www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305


# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

యాదాద్రి భువనగిరి | ఆదివారం, జులై 6, 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 264 | పేజీలు: 08 | వెల: 5/-



## బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

- గజమాలతో సత్కరించిన బిజెపి అగ్రనేతలు
- బిజెపి విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టం లేదు
- మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ

**హైదరాబాద్,జూలై5(వార్త వేదిక సూర్య):** భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్ రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమాలతో సత్కరించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు రావడం బీజేపీలోనే సాధ్యమని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు.
రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యచరణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని

మిగతా 2లో..

## రాజాసింగ్‌ను వదిలించుకునేందుకు సిద్ధం



- ఇక ఎంతమాత్రం ఉపేక్షించరాదన్న భావన
- త్వరలోనే బిజెపి నిర్ణయం తీసుకునే అవకాశం

**హైదరాబాద్,జూలై5(వార్త వేదిక సూర్య):** పంటి కింద రాయిలా పరిణమించిన గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్‌ను వదిలించుకోవాలని బీజేపీ భావిస్తున్నట్టు తెలుస్తున్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక తీరుపై కేంద్ర నాయకత్వం మీద నిరసన గళం విప్పిన రాజాసింగ్ ఏకంగా పార్టీకి రాజీనామా చేస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా స్పీకర్‌కు లేఖ రాసి తన అసెంబ్లీ

మిగతా 2లో..



## ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు చూడండి

- పీయూష్ గోయల్ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్

**న్యూఢిల్లీ,జూలై5(వార్త వేదిక సూర్య):** ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని తన మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోవాలని విపక్షనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల

మిగతా 2లో..



## మా దగ్గరే ఉంటే అడ్రస్ చెప్పండి

- మసూద్ అజహర్, హఫీజ్ సయీద్‌లు ఎక్కడ?
- పాక్ నేత బిలావల్ భుట్టో వ్యంగ్య వ్యాఖ్యలు

**లాహోర్,జూలై5(వార్త వేదిక సూర్య):** మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, జైషే మహ్మద్ ముఠా అధినేత మసూద్ అజార్, లష్కరే తోయిబా చీఫ్ హఫీజ్

మిగతా 2లో..

# అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి..



- ఏ అంశమైనా చర్చకు మేం సిద్ధం
- బనకచర్ల కావచ్చు..మరేదైనా కావచ్చు
- ప్రెస్‌క్లబ్ కాదు..అసెంబ్లీ సరైన వేదిక
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందన

**హైదరాబాద్,జూలై5 (వార్త వేదిక సూర్య):** ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలని

మిగతా 2లో..

## వ్యవసాయంపై చర్చ ఎక్కడ పెట్టినా సిద్ధమే..

- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా
- ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం
- ఈ చర్చకు కేసిఆర్ అవసరం లేదు...నేను చాలు
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ ప్రతిసవాల్



**హైదరాబాద్,జూలై5(వార్త వేదిక సూర్య):** వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై

మిగతా 2లో..



## ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్

**హైదరాబాద్,జూలై5(వార్త వేదిక సూర్య):** మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా ఆయన గురువారం ఆసుపత్రిలో చేరారు. బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు మానిటర్ చేయడానికి ఆసుపత్రిలో చేరాల్సిందిగా వైద్యులు సూచించారు. దీంతో ఆయన రెండు రోజులు అక్కడే ఉండి చికిత్స పొందారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో శనివారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి నందినగర్‌లోని నివాసానికి వెళ్లారు.

# పోక్సో చట్టం, జువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలు

- చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు
- సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు
- లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
- పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం
- లైంగిక దాడులపై సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జూలై5(వార్త వేదిక సూర్య):** చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను



అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ



కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య

మిగతా 2లో..



## మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గించే ఆలోచన

- కొత్త స్టాంప్ విధానం రూపకల్పనకు కసరత్తు
- వచ్చే శాసనసభ సమావేశాల్లో బిల్లు
- పాత అపార్ట్ మెంట్‌లకు స్టాంప్ డ్యూటి వెసులుబాటు
- ముఖ్యమంత్రితో చర్చించి తుది నిర్ణయం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జూలై5(వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా

మిగతా 2లో..



## మహిళా సాధికారతలో తెలంగాణ రోల్ మోడల్

- ఈ నెల పది నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవంలా వడ్డీ లేని రుణాలు
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్,జూలై5(వార్త వేదిక సూర్య):** మహిళా సాధికారతలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్‌గా నిలవాలని, దేశం అంతా తెలంగాణ రాష్ట్రానికి వచ్చి చూసేలా ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహాన్ని మహిళా సంఘాలు అందిపుచ్చుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ప్రజాభవంలో

మిగతా 2లో..

## భారీ వర్షాలు వరదలతో హిమాచల్ అతలాకుతలం

- వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, భవనాలు, వంతెనలు
- ఇప్పటికే 72 మంది మృతి చెందారని వెల్లడి
- 700 కోట్లకు పైగానష్టం వాటిల్లిందన్న సిఎం సుఖ్వీందర్

**సిమ్లా,జూలై5 (వార్త వేదిక సూర్య):** హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి ప్రభావంతో కురుస్తున్న కుండపోత వర్షాలతో

మిగతా 2లో..





## ఒకేవేదికను పంచుకున్న ఠాక్రే సోదరులు

- మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం
- దాదాపు 20 ఏళ్ల తరవాత ఒక్కటైన వేళ
- ఇక కలిసే సాగుతామని ఇద్దరూ ప్రకటన

**ముంబై,జూలై5(వార్త వేదిక సూర్య):** మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే మళ్లీ కలిశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు.

మిగతా 2లో..






## మణికొండ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం కమిటీ అధ్యక్షుడిగా వీరమల్ల అజయ్ కుమార్

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 05(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) మణికొండ కమిటీని ఇటీవలే కొత్తగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముఖేష్, రాజేంద్రనగర్ అధ్యక్షుడు గౌతమ్, మణికొండ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ హాజరైయ్యారు. ఈ సందర్భంగా మణికొండ బీఆర్ఎస్వీ అధ్యక్షుడిగా వీరమల్ల అజయ్ కుమార్‌ను నియమించగా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సంగం శశాంక, ప్రధాన కార్యదర్శిగా గుట్టమీది సాయితేజ బాధ్యతలు స్వీకరించారు. అదే విధంగా ఉపాధ్యక్షుడిగా డి.ఆదర్శ్, కార్యదర్శిగా కరుణాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ధనరాజ్ నియమితులయ్యారు. కార్యవర్గ సభ్య లుగా శ్రీకర్, అరుణ్, అనిల్, గణేష్, సంతోష్, మనోజ్‌లకు నియామక పత్రాలు అందజేశారు.

## నార్సింగిలో బాబాయ్ హెూటల్‌ను ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 05(వార్త వేదిక సూర్య):
నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటైన బాబాయ్ హెూటల్‌ను శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , రాజేంద్రనగర్ ఎమ్మెల్యే



ప్రకాష్ గౌడ్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, స్థానికులు హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాట్లాడుతూ ...నార్సింగి పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతున్న వాణిజ్య కార్యకలాపాల్లో బాబాయ్ హెూటల్ కూడా ఒక భాగమవుతుందని తెలిపారు. నూతనంగా ప్రారంభమైన హెూటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## జూనోసిస్ డే సందర్బంగా ఉచిత రెబీస్ వ్యాక్సినేషన్ శిబిరం

ఎల్ బి నగర్, జూలై 05(వార్త వేదిక సూర్య):




1885లో ప్రముఖ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ మొట్టమొదటి రేబీస్ వ్యాక్సిన్‌ను ఒక మనిషికి విజయవంతంగా ఇచ్చిన సందర్భంగా జూలై 6వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జూనోసిస్ దేను జరుపుకుంటారని సరూర్ నగర్ పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డా. ఎం. కిరణ్ కుమార్ తెలిపారు. మనుషులకు జంతువుల ద్వారా సంక్రమించే వ్యాధులపై అవగాహన పెంచే లక్ష్యంగా ఉంటుందని పీవీసి సరూర్‌నగర్ పశువైద్య దవాఖాన ఆధ్వర్యంలో ఈనెల 6 ఆదివారం
ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పశువైద్య ప్రాథమిక చికిత్సా కేంద్రం సరూర్‌నగర్ లో ఉచిత రెబీస్ వ్యాక్సినేషన్ (ఏ ఆర్ వి) శిబిరం నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. ఈశిబిరంలో కుక్కలు, పిల్లులు ఇతర పెంపుడు జంతువులకు ఉచితంగా రెబీస్ వ్యాక్సిన్ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. జూనోసిస్ వ్యాధులు అంటే జంతువుల నుండి మనుషులకు వ్యాప్తి చెందే వ్యాధులని అందువల్ల ప్రజలు, పశువైద్యులు, వైద్యులు కలిసి ముందస్తు జాగ్రత్తలతో సమగ్ర ఆరోగ్యాన్ని సాధించాలని సూచించారు. రెబీస్ వ్యాధి నివారణకు ప్రతి ఏడాది ఏ ఆర్ వి టీకా తప్పనిసరన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు లబ్ధి

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి**

ఎల్ బి నగర్, జూలై 05(వార్త వేదిక సూర్య):




హస్తినపురం డివిజన్ పరిధిలోని టీ.కె.ఆర్. కాలేజ్ సమీపంలో నివాసం ఉండే రాము భుజంనొప్పులకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి వారికి 1,00,000(ఒక లక్ష రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.బాధిత భార్య లక్ష్మీ గారికి ఎల్.ఓ.సీ. చెక్కును ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.

# నాలుగు నెలల క్రితమే కార్పొరేటర్ పర్యటన

### అధికారులకు ఆదేశాలు జారీ అయినా ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు

### బోనాల పండుగకు ముందు ఆదర్శ కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని డిమాండ్







మైలర్‌దేవ్‌పల్లి, జూలై 05(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ ఆదర్శ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనలో జాప్యం కొనసాగుతోంది. రోడ్ల మరమ్మతులు, వీధిదీపాల నిర్వహణ, మహిళా భవనం నిర్మాణం, కమ్యూనిటీ స్థలంలో ప్రహరీ గోడల నిర్మాణం వంటి ముఖ్యమైన అభివృద్ధి పనులు పూర్తి కాకపోవడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. నాలుగు నెలల క్రితం డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కాలనీలో పర్యటించి సమస్యలను స్వయంగా పరిశీలించారు. వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినా, ఈరోజు వరకు ఒక్క పనికీ పురోగతి లేకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. ప్రస్తుతం బోనాల పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో, వీధిదీపాల వెలుతురు లేకపోవడం, రోడ్ల ధ్వంసంతో ప్రయాణాలలో ఇబ్బందులు, మహిళలకు భద్రతా సదుపాయాలు లేకపోవడం, కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడటంతో సమస్యలు అధికమయ్యాయి. కాలనీవాసులు మాట్లాడుతూ... “ఇదేనా అభివృద్ధి అంటే? పనులు కాలేదు, అధికారులు స్పందించడం లేదు, ప్రజాప్రతినిధులు మౌనమే పాలిస్తున్నారని” తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. బోనాల పండుగకు ముందు ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసి, కాలనీలో సురక్షితంగా, ప్రశాంతంగా పండుగ జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాక, పని ప్రారంభంలో జాప్యం చేయడం వల్ల వ్యయ భారం కూడా పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, స్థానిక నాయకులు ప్రజల ఆవేదనను పరిగణనలోకి తీసుకోని తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

## భవాని కాలనీ శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 05(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భవాని కాలనీ లో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం డివిజన్ కార్పొరేటర్, నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అభివృద్ధి పనులు సాగాలి. ఫ్లోరింగ్, రోడ్డు వంటి అన్ని పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి. పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి అని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు చక్రధర్, లక్ష్మణ్, రూపేష్, సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్, సురేష్ ముదిరాజ్ వందనం, చంద్రకాంత్, నాగరాజు, హరికృష్ణ,





సుగుణ చంద్, లక్ష్మణ్, ఎం. శంకర్ రెడ్డి, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో జగన్నాథ రథయాత్ర వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గం ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



మైలర్‌దేవ్‌పల్లి, జూలై 05(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో శనివారం పూరి జగన్నాథ్ రథయాత్ర పండుగను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ పూరి జగన్నాథ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడి పంటలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ ప్రెసిడెంట్ అడికె జనార్ధన్, శ్రీకాంత్ రెడ్డి, శంకర్, ఉత్సవ కమిటీ సభ్యులు రాంబాయ్, సుశీల్ రాజు, మరియు స్థానిక ఒరిస్సా వాసులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు





## శ్రీ లక్ష్మి నరసింహస్వామి సన్నిధిలో వైభవంగా గిరిప్రదక్షిణ

యాదాద్రి భువనగిరి, జూలై 05(వార్త వేదిక సూర్య): ప్రఖ్యాతిగాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి సందర్భంగా శనివారం నాడు యాదగిరిగుట్ట దేవస్థానము ఆధ్వర్యంలో సామూహిక గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. తెల్లవారుజామున 5:30 గంటలకు వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు చేసి గిరి ప్రదక్షణ ఆరంభించారు. గిరి ప్రదక్షణలో భాగంగా భక్తులు రెండున్నర కిలోమీటర్ల కొండచుట్టు రాలినడకన ప్రతిక్షణం చేశారు. అనంతరం కొండపైకి చేరుకొని గర్భగుడిలో స్వయంభు నారసింహున్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు గురుదక్షిణ చేసిన భక్తులకు దేవస్థానం అధికారులు ప్రత్యేక దర్శన సదుపాయాన్ని కల్పించారు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు



భాగంగా కొందరు భక్తులు భజన నృత్య బృందాలు చేసిన బాజనులు భక్తి గీతాలు కీర్తనలు సంకీర్తనలు నిత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆలరించాయి.

### ఘనంగా అష్టోత్తర శతకరాభిషేకం

.. దేవస్థానంలో అష్టోత్తర శతకరాభిషేకం కైకర్యాన్ని ఆలయ అర్చకుడు అట్టహాసంగా నిర్వహించారు స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి సందర్భంగా స్వామి అమ్మవార్లకు శతకటాభిషేకాన్ని ఘనంగా చేపట్టారు ప్రధాన ముఖ మంటపంలో గర్భగుడికి అభిముఖంగా స్వర్ణ ధ్వజ స్తంభానికి ఎదురుగా శుద్ధ జలముతో కూడిన 108 వెండి కళాశాల ను వరుసగా పేర్చి ప్రత్యేక పూజలు చేశారు.



## మొహరం వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

బొమ్మలరామారం, జులై 5,(వార్తా వేదిక సూర్య): మండలంలోని తూముకుంట, నాగినేనిపల్లి గ్రామాలలో మొహారం పండుగ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శనివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దట్టీలను ఊరేగింపు గా తీసుకొని వెళ్లి పిరీలు( సవార్ల)కు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## విలేకరి

సమస్త మానవాళి మనుగడ కోసం
నీ ప్రాణాలను పన్నంగా పెట్టీ ఉద్యోగం చేస్తున్న
వీరుడా ఓ విలేకరి అందుకో మా అభినందనలు!

పెరుకపోయిన అంతుచిక్కని సామాజిక
రుగ్మతలను
పెన్నుతో నయం చేసిన సామాజిక వైద్యుడా
ఓ విలేకరి అందుకో మా అభినందనలు..!

దోపిడి దౌర్జన్యాలను కలంతో అతంచేసి
ప్రజా మన్నలను పొందిన ధైర్యవంతుడా
ఓ విలేకరి అందుకో మా అభినందనలు..!

మహిళలపై జరగుతున్న ప్రతీ సంఘటనలను
కలంతో సమాజం ముందు వుంచుతు,
వీరనారీమణుల జీవిత చరిత్రను తెలుపుతూ
మహిళలో ధైర్యసాహసాలు నింపిన ఆత్మీయుడా
ఓవిలేకరి అందుకో మా అభినందనలు..!



అహర్నిశలు సమాజం కోసం కష్టపడే మీరు
ఆయురారోగ్యాలతోపదికాలాలపాటు సంతోషంగా
ఉండాలని మంచి రోజులు రావాలని
కోరుకుంటూ...




- మంజుల పత్తిపాటి
9347042218

## నిస్వార్ధంగా పనిచేసే నాయకులనే

# స్థానిక ఎన్నికలలో గెలిపించుకుందాం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్ అలీ
- ప్రజాసేవ చేసే నాయకులను గెలిపిద్దాం
- గ్రామాన్ని అభివృద్ధి పరిచి సమస్యలను పరిష్కరించే వ్యక్తులను ఎన్నుకుందాం
- గ్రామ సేవకుడై పని చేయాలి నేటి యువతరానికి విద్యావంతులను గెలిపించుకుందాం
- ప్రజలకు అందుబాటులో ఉండాలి ప్రజా సమస్యలు తీర్చాలి



**సంస్థాన్ నారాయణపురం,జూలై 5(వార్త వేదిక సూర్య):** ప్రజా సమస్యలపై స్పందిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పరిచే నాయకుని స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించి గ్రామ సేవకునిగా ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజాస్వామ్యబద్ధంగా నిలిచిన వాళ్లే నీతి నిజాయితీ నియమాలకు కట్టుబడి ఉన్న నాయకులను ఎన్నుకుందాం..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అక్బర్ అలీ సమావేశం సందర్భంగా మాట్లాడుతూ విద్యావంతులను మేధావులను స్థానిక సంస్థ ఎన్నికలలో గెలిపించుకోవాలి 100 మందిలో నిలబడి సమస్యలను పరిష్కరించే దిశలో పనిచేస్తున్న వ్యక్తిని గుర్తించి గ్రామాలలో పారిశుభ్రం మంచినీటి సమస్య వీధి దీపాల సమస్య ఉత్తమ గ్రామపంచాయతీ అభివృద్ధి పరిచే విధంగా ప్రజల కోసం శ్రమిస్తూ పనిచేసే నాయకులను గ్రామీణ ప్రాంత యువకులు మహిళలు మేధావులు ఆలోచించి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేసినట్లయితే గ్రామాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు ముందుకు వస్తున్న యువతరానికి సహకరించాలి

నిరక్షరాశులను గ్రామ సర్పంచ్‌గా ఎన్నుకుంటే నిధులు విధులు ఏం చేయాలో తెలియదు పేరుకు మాత్రమే సర్పంచిగా హోదా అనే చెప్పుకునే వారు ఇంకా మన గ్రామంలోనే ఇప్పటికీ ఉన్నారు ప్రజా సమస్యల పక్కనపెట్టి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇతర ప్రాంతాలలో ఉండి నివసించే వ్యక్తులను గెలిపించుకున్నట్లయితే ప్రజల కష్టాలను ప్రజల కన్నీళ్లను పరిష్కరించే ప్రయత్నించరు వాటి పరిష్కారం కోసం స్థానికంగా ఉండే వ్యక్తులను గ్రామ సర్పంచ్ కానీ గ్రామ ఎంపీటీసీగాని జెడ్పిటిసిలుగాని స్థానిక అభ్యర్థులను గెలిపించు కోవాలి

డబ్బు మందు పంచినంత మాత్రాన ఎన్నికల్లో సరైన అభ్యర్థి చూసి గెలిపించుకుంటారని అన్నారు స్వార్థపూరిత రాజకీయాల కోసం వారికున్న డబ్బు పెట్టుబడి పెట్టి ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని కొన్ని పార్టీలు ఇప్పటినుండి జోరుగా ప్రచారం కొనసాగుతున్నాయి. గ్రామ అభివృద్ధి సౌకర్యం విద్యార్థులను మహిళలను ప్రోత్సహించి గ్రామాలలో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరించే నాయకున్ని ఎన్నుకుందాం గ్రామానికి వచ్చే నిధులను గ్రామ ప్రజలకు జవాబుదారీగా ఉండాలి కానీ అధికార అహంకారంతో ఉండి ప్రజలను మోసం చేయొద్దని కోరారు గ్రామానికి మొట్టమొదటి పౌరులుగా గ్రామ సర్పంచి ఉంటాడు. గనుక అన్ని రాజకీయాల పార్టీలను అందర్నీ కలుపుకొని పోయి గ్రామసభల ద్వారా చర్చించి గ్రామ కమిటీలు మహిళా సంఘాల కమిటీలను యువజన సంఘాల కమిటీలను ఎప్పటికప్పుడు వాళ్లకు ప్రోత్సహించినట్లయితే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుంది గ్రామ సీమలే మన దేశానికి మన రాష్ట్రానికి పల్లె పట్టుకొమ్మ లాంటిది అన్నారు.

మండలంలోని 31 గ్రామపంచాయతీ పరిధిలో గల వివిధ రాజకీయ నాయకులు ప్రజాసంఘాల నాయకులు ప్రతి ఒక్కరు ఆలోచించి గ్రామ అభివృద్ధికి సహకరించేటువంటి వ్యక్తులను గెలిపించుకుందాం..

ప్రభుత్వాల నుండి వచ్చే ఆదాయ వనరులు గాని పథకాలు గాని ప్రజలకు అందే విధంగా ప్రయత్నం చేయాలి ఓట్లు వేసే యంత్రంగా వాడుకొని వాళ్ల సమస్యలను తీర్చే లేకపోతే ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా తగిన గుణపాఠం చెప్తారని అన్నారు రేవంత్ రెడ్డి సర్కార్ అందరికీ అందుబాటులో ఉండే విధంగా సమానమైన హక్కులను కల్పిస్తూ రిజర్వేషన్ మరియు పథకాలు ఇందిరమ్మ ఇండ్లు రైతు బీమా భూభారతి ఉచిత విద్యుత్తు అనేక కార్యక్రమాలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్నారు రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో గెలిపించాలని తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### - రాష్ట్ర చేనేత నాయకుడు తడక వెంకటేష్



**భూదాన్ పోచంపల్లి, జూలై 5(వార్త వేదిక సూర్య):** చేనేత కార్మికుల సంక్షేమ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర చేనేత నాయకుడు తడక వెంకటేష్ అన్నారు . శనివారం భూదాన్ పోచంపల్లి పరిధిలోని భద్రావతి కాలనీలో శ్రీరంజన్ ఇక్కత్ టై అండ్ డై ఆర్టిజన్స్ అండ్ వర్కర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎం ఈ జెడ్ సర్టిఫికెట్ ధ్రువీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమ గురించి అందజేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఎం ఎస్ ఎం ఈ జెడ్ సర్టిఫికేషన్ ప్రాముఖ్యత తయారీ రంగాలలో ఈ సర్టిఫికెట్ ద్వారా ప్రభుత్వ పథకాలు సబ్సిడీ రుణాలు వివిధ రకాల ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ అనుకూల పద్ధతులను అమలు చేయడానికి ఎం ఎస్ ఎం ఈలు దోహ ద పడతాయని అన్నారు.

జెడ్ సర్టిఫికేషన్ ఉత్పత్తి నాణ్యతను పెంచుతుందని, అంతర్జాతీయ మార్కెట్లో మరింత ఆమోదయోగ్యంగా చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను కార్మికులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఎంఎస్ఎంఈ. జెడ్ ఫెసిలిటేటర్స్‌గా సెలెక్ట్ అయిన వారికి ఆఫర్ లెటర్లు అందించారు. అనంతరం ప్రధానమంత్రి సమర్ధన యోజన కింద శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి టై అండ్ డై అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కర్నాటి బాలరాజు, వీవర్స్ సర్వీస్ సెంటర్ సూపరెండ్టెండెంట్ పవన్, శ్రీరంజన్ ఇక్కత్ టై అండ్ డై ఆర్టికల్స్ అండ్ వర్కర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధి ఎన్నం శివకుమార్ ,చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేష్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సీత లక్ష్మణ్ , భద్రావతి కాలనీ అధ్యక్షుడు ఏలే శ్రీనివాస్, ఎం ఎస్ ఎం ఈ జెడ్ ఫెసిలిటేటర్లు, చేనేత కార్మికులు మాస్టర్ వీ వర్స్ తదితరులు పాల్గొన్నారు .

## పనకబండ చౌరస్తా నుండి రాజన్న గూడెంవరకు

# రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి : సి.పి.ఐ.డిమాండ్

**మోత్కూరు, జూలై 5(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని పనకబండ చౌరస్తా నుండి రాజన్న గూడెం వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు ఈ మేరకు సిపిఐ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ జ్యోతి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది 24 -01- 2024 న స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ పనకబండ చౌరస్తా నుండి రాజన్న గూడెం వరకు 5 కోట్ల రూపాయల నిధులతో మంజూరు చేసి పనులకు శంకుస్థాపన చేసిన ఈ రోడ్డు పనులు నేటి వరకు పూర్తి కాలేదన్నారు. ఈ రోడ్డు పనులు విషయంపై అనేకసార్లు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ , జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన పనులు పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన వాహనదారులు గుంతలలో పడిపోయి కొంతమంది మరణించడం, మరికొంతమంది గాయ్యాలపాలు అవుతున్నారన్నారు. ఈ అసంపూర్తి పనులను వెంటనే చేపట్టాలని, లేని యెడల భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ )మోత్కూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ గీతపనివారలసంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి పులకరపు మల్లేష్ , పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, సహాయ కార్యదర్శి గౌలుసుల యాదగిరి, స్థానిక నాయకులు పెండెం



వెంకటేశ్వర్లు తాడూరు లక్ష్మీ నర్సయ్య, దోర్నం సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే సమ్మె జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

**రామన్నపేట, జూలై 5(వార్త వేదిక సూర్య):** కార్మిక,రైతు,కూలీ వ్యతిరేక విధానాల అవలంబించే మోడీ ప్రభుత్వ మెడలు వంచేందుకే జూలై 9న దేశవ్యాప్త సమ్మె జరుగుతుందని ఈ సమ్మెలో సకలజనులు పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సిఐటియు మండల కన్వీనర్ గొరిగెసోములు పిలుపునిచ్చారు. శనివారం సమ్మెను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక రామన్నపేటలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ దేశంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్లకు కొమ్ముగాస్తున్నది. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పజెప్తూ దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తూ దేశంలో పేదలు పెరిగేలా వ్యవహరిస్తున్నది. పెరుగుతున్న నిత్యావసర ధరల మూలంగా సామాన్య ప్రజలు



జీవించే పరిస్థితి లేదు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదలకు ఉపాధిని దూరం చేస్తున్నది. కార్మిక రైతు కూలీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరిగే సమ్మెలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి వన ఉపేందర్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు కల్లూరి నగేష్,గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భావండ్లపల్లి బాలరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగాల మారయ్య, డివైఎఫ్ఐ నాయకుడు గుండాల నరేష్, మునికుంట్ల లెనిన్, శానకొండ రామచంద్రం,వృత్తిదారుల సంఘం నాయకులు వేముల మల్లేశం, జనపాల లక్ష్మణ్, దేవరపల్లి బిక్షం రెడ్డి, నాయకులు రాసాల రమేష్ బుడ్డ ప్రసాద్ నాగరాజు, నాగు నర్సింహా తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

### వికలాంగుల హక్కుల జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

**వలిగొండ, జులై 5 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వం వికలాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని తహశీల్దార్ దశరథకు వికలాంగులతో కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు పెండింగు ఫెన్షన్లు, కార్పొరేషన్ బలోపేతం చేయాలని, స్థానిక సంస్థలలో ప్రాతినిధ్యం కల్పించాలని, బడ్జెట్ లో 5 శాతం కేటాయించాలని అన్నారు. తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాలలో మాదిరిగా చట్టాలు



ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం మండలంలోని లోతు కుంటలో వికలాంగుల సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా పాక పెంటయ్య, అధ్యక్షులుగా చిల్కమర్రి వీరాచారి, ఉపాధ్యక్షులుగా వల్లపు లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా షీలా శ్రావణి, సహాయ కార్యదర్శిగా రాజమణి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సురపంగా ప్రకాష్, బర్ల పార్వతి, ఎదురుగట్ల రవి, ఎదురుగట్ల సోలమితి, అంజమ్మ, సధర్మారెడ్డి, రాచ కొండ అంజయ్య, యాదయ్య, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.



## వివేకానంద యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**భూదాన్ పోచంపల్లి, జూలై 5(వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని వివేకానంద యువజన సంఘం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా గుని గంటి మల్లేష్ గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా అంకం యాదగిరి, ఉపాధ్యక్షులుగా జోగు బుచ్చిబాబు, ప్రధాన కార్యదర్శిగా రేగొండ శ్రీశైలం, సహాయ కార్యదర్శిగా బత్తుల బాలాజీ, కోశాధికారిగా చెడుదీప్ జానకి రాములు, క్రీడల సాంస్కృతిక కార్యదర్శి గోశిక శివకుమార్, గౌరవ సభ్యులుగా భోగ రఘు, అంక మురళి, వంగూరి పెంటయ్య, చేరాల చిన్న నరసింహ, చేరాల ప్రకాష్ , కార్యవర్గ సభ్యులుగా చంద్రం, సత్యనారాయణ, ప్రభాకర్ చారి, అంజయ్య, వీర నారాయణ రామచంద్రం తదితరులు ఎన్నికయ్యారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాడుగుల

**భూదాన్ పోచంపల్లి, జూలై 5(వార్త వేదిక సూర్య):** మండలంలోని పిలాయిపల్లి గ్రామం మాజీ సర్పంచ్ బి ఆర్ఎస్ మండల నాయకుడు అందే ల హరీష్ యాదవ్ తండ్రి అందెల బాలయ్య యాదవ్ ఇటీవల మృతి చెందాడు . శనివారం మండలంలోని పిలాయిపల్లిలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మృతుడి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని



పరామర్శించారు. ఆయన వెంట బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బంధారపు లక్ష్మణ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్యాట చంద్రశేఖర్ సాగర్, నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి, గూడూరు చంద్రశేఖర్ రెడ్డి, కొమ్మ గోని శివాజీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత అధ్యక్షతన మండల లీగల్ సెల్ సమావేశం

### - హాజరైన లీగల్ సెల్ సభ్యులు


**యాదాద్రి భువనగిరి జిల్లా, జూలై 5(వార్త వేదిక సూర్య):** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా ఆదేశాలనుసారం, రామన్నపేట మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత అధ్యక్షతన కమిటీ లీగల్ సెల్ సభ్యులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ విద్య సంస్థలు, ఆశ్రమాలు, టెక్



కేర్ సెంటర్ లలో ఆకస్మికంగా సందర్శనలు ప్రణాళిక బద్దంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అన్నారు. ఈ సందర్శనలో సమస్యలు గుర్తించి, వాటికి పరిష్కార దిశగా రిపోర్టులు తయారు చేయాలన్నారు. ప్రతి నెల షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కురిమేటి యాదయ్య, కె.కల్పన, కొక సబిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతీని సన్మానించిన శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం

**ఆత్మకూరు (ఎం), జూలై 05 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు (ఎం) తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో పనిచేస్తున్నటువంటి పద్మశాలి ముద్దుబిడ్డ స్వాతిని ఘనంగా సన్మానించారు.



జగిత్యాల జిల్లాకు చెందినటువంటి పద్మశాలి ముద్దుబిడ్డ ఆత్మకూరు టీజీబీలో జాబ్ రిత్యా సేవలందిస్తున్నందుకు పద్మశాలీలకు గర్వకారణం గాను బ్యాంక్ అధికారి స్వాతిని ఆదర్శంగా తీసుకొని పద్మశాలి బిడ్డలందరూ అన్ని రంగాల్లో రాణించాలని కోరుకుంటూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుల్తాన్ పురుషోత్తం,శ్రీ భక్త మార్కండే మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు,ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్,కోశాధికారి సాయిని శ్రీకాంత్ ,రచ్చ బిక్షపతి,పెంట శంకరయ్య, నల్ల నరసయ్య, వంగరి బుచ్చి రాములు,బొజ్జ వెంకటేష్, వంగరి రమేష్ ,వంగరి శ్రీను,రచ్చ కమలమ్మ, ఎలగందుల రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా సహకార సంఘంలో జెండా ఆవిష్కరణ

**మోత్కూరు, జూలై 5(వార్త వేదిక సూర్య):** అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాడు మోత్కూరులో ఆ సంఘం కార్యాలయంలో సింగిల్ ఉండే చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు సహకార జెండాను ఎగరవేశారు.

ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కే.వరలక్ష్మి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.









## నర్సయ్య సేవలు అభినందనీయం : ఐ.పి.ఓ.సైదిరెడ్డి

**మోత్కూరు, జూలై 5(వార్త వేదిక సూర్య):** మోత్కూరు సబ్ పోస్టాఫీసు"లో సుమారు 40 ఏళ్లుగా నీబద్ధతతో సమ్మర్థవంతంగా పనిచేసిన మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన ఏనూతల నర్సయ్య సేవలు అభినంద నీయమని ఐ.పి. ఓ. సైదిరెడ్డి అన్నారు. శనివారం నాడు స్థానిక ముదిరాజ్ భవనంలో నర్సయ్య పదవీరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఐ.పి. ఓ. సైదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ మోత్కూరు సబ్ - పోస్ట్ ఆఫీస్ పరిధిలో బుజిలాపురం, సదార్శపూర్ తోపాటు కొండగడప గ్రామాలలో పోస్ట్‌మాన్‌గా నర్సయ్య సమ్మర్థవంతంగా, నిబద్ధతతో ప్రజలతో మమేకమై చురుకుగా పని చేసి, ప్రజల మన్ననలు పొందారని ఆయన సేవలను సైదిరెడ్డి కొనియాడారు. నర్సయ్య తన శేష జీవితంలో సామాజిక కార్యక్రమాలు పాల్గొనాలని కోరారు. అనంతరం నర్సయ్య దంపతులను సైదిరెడ్డి తో పాటు పోస్ట్ ఆఫీస్ సిబ్బంది శాలువా"లు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ .పి. ఎం. మహేష్, ఎం.వి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీర్ల ఊరేగింపు

**గట్టుప్పల, జూలై 5(వార్త వేదిక సూర్య):**

గట్టుప్పల మండల కేంద్రం లో మెహరం పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు గట్టుప్పలలో పిర్లను ఘనంగా ఊరేగించారు. పిర్లను చేత పట్టుకొని డప్పు



వాయిద్యాల నడుమ విధుల్లో ఊరేగించారు. శనివారం తెల్లవారుజామునే భక్తులకు దర్శనం ఇస్తూ పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. భక్తులు పిర్లకు దట్టీలు కట్టి దర్శించుకోని కోరికలు తీర్చుకున్నారు. ముస్లిం సోదరుడు యువకులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు

## యాదవ సంఘం పటిష్టతకు కృషి చేస్తా

**వలిగొండ, జులై 5 (వార్తా వేదిక సూర్య):**

యాదవ సంఘం పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని నూతనంగా నియ మితులైన యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు యాద మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి సమా వేశంలో జాతీయ అధ్యక్షులు మేకల రాము యాదవ్ చేతుల మీదుగా జిల్లా




అధ్యక్షునిగా నియామక పత్రం అందుకొని ఆయన మాట్లాడుతూ యాదవులను గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పటిష్ట పరిచి గ్రామాలలో, మండలాలలో కమిటీలు ఏర్పాటు చేసి యాదవ సంఘాన్ని పటిష్ట పరుస్తానని ఆయన అన్నారు. తనపై ఉన్న నమ్మకంతో నియమించిన సంఘం పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్, జాతీయ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, వెంకట్ నర్సయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు 33 కోట్ల రుణాలను మాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు:తౌర్ర విష్ణు

**ఆత్మకూరు (ఎం), జూలై 05 (వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం చేనేత కార్మికులకు 33 కోట్ల రుణాలను మాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి,చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలకు శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం తరపున



సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనువాసు జిల్లా నాయకుల సుల్తాన్ పురుషోత్తం మండల అధ్యక్షుడు ఎలగందుల మహేష్ సభ్యులు పెంట శంకరయ్య రచ్చ బిక్షపతి వంగరి బుచ్చి రాములు నల్ల నరసయ్య వంగరి రమేష్ వంగరి శీను బొజ్జ వెంకటేష్ ఎలగందుల రాములమ్మ రచ్చ కమలమ్మ పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యండి

### చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బిగుండు వెంకటనర్సు

**మోత్కూరు, జూలై 5(వార్త వేదిక సూర్య):**

కేంద్రంలో 3వ,సారి అధికారంలోకి వచ్చిన ఎన్. డి. ఏ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక ప్రజావ్యతి రేక విధానాలు అవలంబిస్తూ, కార్పొరేట్లకు అనుకూలంగా మతోన్మాద చర్యలకు పాల్పడుతుందని ఈ విదానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని , చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు.

శనివారం నాడు మోత్కూరు మండల కేంద్రంలో ప్రజా సంఘాల నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కార్మికులు కర్షకులు సమరశీల పోరాటల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను హరించే విధంగా ఉందని విమర్శించారు.. 2025 - 26 బడ్జెట్ లో కార్పొరేట్లకు అనుకుంలంగా సామాన్య ప్రజలపై పన్నుల భారం మోపి, గుత్త పెట్టుబడి దారులకు, కార్పొరేట్ సంస్థలకు వేలకోట్ల రాయితీ ప్రకటించిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాదన్ కమిషన్ సిపారసులను అమలు చేయడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు., రైతులు పండించిన పంటలకు కనీస మద్దత్తు



ధర చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కార్మిక వర్గం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, రైతు, వృత్తిదారుల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9 న జరిగే దేశవ్యాప్త సారవత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిట్టల చంద్రయ్య, మత్యకార్మిక సంఘం నాయకులు వెండి యాదగిరి, మహిళ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొంపల్లి ముత్తమ్మ, కేవీపీస్ జిల్లా కమిటీ సభ్యులు కొంపల్లి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

### - జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్

**కీసర, జూలై 5(వార్త వేదిక సూర్య):**

మొక్కలను సంరక్షించి పర్యావరణ సంరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వహించాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్ అన్నారు. కెనరా బ్యాంక్ స్థాపించి 120 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలంలోని రాంపల్లి దాయర జె ఎన్ ఆర్ ఎం కాల నీ అంగన్వాడీ సెంటర్లో పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాణ వాయువు, ఆరోగ్యాన్ని అందించే ప్రకృతిని కాపాడుకుంటే జీవ మనుగడకు మొక్కలు దోహదం చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరు నాటిన మొక్కలను సంరక్షించేందుకు బాధ్యత వహించాల న్నారు. అంతకుముందు చిన్నారులతో ముచ్చటించి పాటలు పాడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై పిల్లల తల్లు లకు అవగాహన కల్పించాలన్నారు. ఆడపిల్లల భవిష్యత్తుకై సుకన్య సమృద్ధి యోజన పథకంపై దృష్టి సారించాలన్నారు. పిల్లల పౌష్టికాహారంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ టి సి ఎఫ్ ఎల్ జిల్లా కోఆర్డినేటర్



శ్రీనివాసరావు, మండల కో ఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్, కౌన్సిలర్ లు ఉమా, భాను, అంగన్వాడి కార్యకర్త వసంత తదితరులు పాల్గొన్నారు.

## ప్రోత్సాహక బహుమతి ఇవ్వనున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, జూలై 5(వార్త వేదిక సూర్య):**

06.07.2025 ఆదివారం రోజు ఉదయం 11ని మునుగోడు క్యాంప్ కార్యాలయం లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసనసభ్యుల విచ్చేయుచున్నారు. 2024 - 25 సం: గాను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి లలో మొదటి ర్యాంకు రెండవ ర్యాంకు మూడవ ర్యాంకు అత్యుత్తమ ఫలితాలు కనబరిచిన. విద్యార్థిని విద్యార్థులకు తన సొంత నిధులతో ప్రైస్ ప్రజెంటేషన్ చేయనున్నారు. కావున విద్యార్థిని విద్యార్థులు వీరి తల్లిదండ్రులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు, మండల నాయకులు,మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలు, ఎంపీ టీసీలు, సర్పంచులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్య కర్తలు రాజన్న అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.





## పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు

**బొమ్మలరామారం, జూలై 5(వార్త వేదిక సూర్య):**

పెండింగ్లో ఉన్న 8000 కోట్లపై స్కాలర్షిప్‌ఫీజు రియం బర్స్మెంట్లు విడుదల చేయాలని, బకాయితో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న 8000 కోట్ల పైగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు. స్కాలర్షిప్ రాక రాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవేటు యాజమా న్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వడ్డీలు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేమని పరీక్షలు బాయ్ కాట్ చేశారన్నారు. ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు.

కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కళాశాలలు కూడా ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేసింది ఆదుకోవాలని, లేనియెడల ఎక్కడికి అక్కడ ఎమ్మెల్యే లను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ధరావత్ జగన్ నాయక్ ,మండల అధ్యక్షులు వెంకటేష్, నాయకులు జస్వంత్, రాకేష్, సంపత్, అరుణ్, అఖిల్, మహేందర్, విష్ణు, నవీన్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**మోత్కూరు, జూలై 5(వార్త వేదిక సూర్య):** దొంగతనాలపై ప్రజలు అప్రమతంగా ఉండాలని హెడ్‌కానిస్టేబుల్ సి. హెచ్. నర్సింహ్మా అన్నారు. శనివారం నాడు మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 2వార్డు ప్రజలకు పోలీసులు అవగాహన కల్పించారు. పట్టణం లోని ప్రధానంగా ఆర్టీసి బస్టాండ్‌లో దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలు తమ వస్తువులను జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా




కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.




## గ్రామల పరిశుభ్రతకే స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే

**గట్టుప్పల, జూలై 5(వార్త వేదిక సూర్య):**

గట్టుపల గ్రామంలో, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కార్యక్రమంలో చేపట్టిన పనులను కేంద్ర ప్రభుత్వ తనిఖీ బృందం వారు శనివారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా, గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లు, సామూహిక ఇంకుడు గుంతలు, ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, కంపోస్ట్ షెడ్ నిర్వహణ తదితర పనులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వేచ్ఛ భారత్ కార్యక్రమం ఎలా ఉందంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తనిఖీ అధికారి టి అశోక్ రెడ్డి, ఎస్ బి ఎం కోఆర్డినేటర్ కాజా మొయినుద్దీన్, ఎంపీడీవో జె మాధవరెడ్డి, సాంకేతిక సహాయకులు ఏ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి ఎండి షఫీ, తెరెట్పల్లి పంచాయతీ కార్యదర్శి కె శివ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ కే శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మహేంద్రనాథ్ ఆశీర్వాదం తీసుకున్న భాస్కర్

**మోత్కూరు, జూలై 05 (వార్త వేధిక సూర్య):** మోత్కూరు 108 అంబులెన్స్ లో ఈ.ఎం.టి.గా 108 ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న తొంట భాస్కర్ శనివారం జన్మదినం సందర్భంగా మోత్కూరు లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ ఆశీర్వాదం



తీసుకున్నారు. ఈ సందర్భంగా మహేంద్రనాథ్ మాట్లాడుతూ 108 లో చురుకుగా పనిచేస్తూ జిల్లా అధికారులతో మన్ననలు పొందుతున్న భాస్కర్ ను అభినందించారు. భాస్కర్ ఇలాంటి పుట్టిన పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు దాసరి తిరుమల్లేష్ బా.రా.స.మండల నాయ కులు చెడుపల్లి రఘుపతి, బాలెంల అరవింద్, రమేష్ సోమ నర్సయ్య, ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరులో ఘనంగా మొహర్రం వేడుకలు

**మోత్కూరు, జూలై 5(వార్త వేదిక సూర్య):**

మొహర్రం పర్వదినం పండుగ పురస్కరించుకొని మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పాత బస్టాండ్ ఏర్పాటు చేసిన ఫీర్లను శనివారం నాడు పుం వీధులలో పీర్లను ఊరేగింపుగా తీసుకెళ్తూ ప్రజల భక్తిని చాటుతున్నారు. మండలంలో అన్ని గ్రామాలలో ఉన్న పీర్ల కొట్టంలు ఉన్న ఫిర్లను



ప్రతిరోజు ఉదయం తెల్లవారుజామున గ్రామాలలో ఊరేగిస్తున్నారు అదే విధంగా సాయంత్రం పీర్ల కొట్టం వద్ద ఆసేయ్ దూల అంటూ.. పాటలు పాడుతూ ,ఆడుతూ కుల మతాలకు అతీతంగా, ప్రజలు పలు రకాలుగా డప్పు స్టెప్పులతో డాన్సులు చేస్తున్నారు.

కుల మతాల అతీతంగా ఈ పండుగ వాతావరణం ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ పండుగను హిందూ, ముస్లిం లు ఐక్యతగా నిర్వహించు కుంటున్నారు. మోత్కూరు పట్టణంలో నిర్వహించిన ఈ ఉత్సవ కార్యక్రమంలో స్థానికులు అన్నందాసు విద్యాసాగర్,. బొమ్మగాని నరేష్, అన్నందాసు సురేష్, రమా, అనిల్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### బా.జ.పా పట్టణ అధ్యక్షురాలు మంజుల

**మోత్కూరు, జూలై 5(వార్త వేదిక సూర్య):**

మహిళలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య, సమృద్ధి యోజన, ఉజ్వల గ్యాస్ వంటి పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని భా.జ.పా. పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల కోరారు. ఆషాడం మాసం సందర్భంగా శనివారం నాడు 9వ వార్డులో భాజపా పట్టణ శాఖ



ఆధ్వర్యంలో గోరింటాకు పెట్టుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో పట్టణ బా.జ.పా.ఉపాధ్యక్షురాలు కొత్తకొండ ఉషారాణి, మరాఠి విజయలక్ష్మి, కోశాధికారి సోమేశ్వరి, స్థానిక నాయకు రాళ్ళు శకుంతల, లక్ష్మి, ఐలమ్మ, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లెపల్లీ విద్యార్థిని బొడ్డుపల్లి స్పందన



**దేవరకొండ, జూలై 5(వార్త వేదిక సూర్య):** పద వ తరగతి లో జిల్లాస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి, నేడు బాసర ఐఐఐటిలోనూ సీటు ను సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయి సీటు సాధించటం మా పాఠశాలకు గర్వ కారణం అని , బొడ్డుపల్లి స్పందనను అభినందించారు, మరియు తల్లిదండ్రులకు శుభాకాంక్షాలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బొడ్డుపల్లి స్పందన ను అభినందించారు

## జులై 7న, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలి

### - నల్లశ్రీకాంత్ జాంభవ్ నియోజకవర్గ ఇన్చార్జ్

**దేవరకొండ, జూలై 5(వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణ కేంద్రంలో, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి నియోజకవర్గ ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ మాట్లాడుతూ, జులై 7న ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం, సందర్భంగా అలాగే,మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ



అన్న గారి జన్మదిన సందర్భంగా, 30 సంవత్సరాల నుంచి మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి, సమాజంలో వివిధ ప్రజా సమస్యలపై కొట్లాడి, పరిష్కారం చూపించిందని మనం చెప్పవచ్చు, అలాగే భారతదేశంలో స్వతంత్రం వచ్చిన దగ్గర నుండి, 30 సంవత్సరాలు ఉద్యమం చేసిన సంఘం ఏదైనా ఉందా అంటే, అది మనం ఎమ్మార్పీఎస్ సంఘం అని చెప్పుకోవచ్చు, మాదిగలకు ఎస్సీ వర్గీకరణ విషయంలో, వివిధ కుల సంఘాల నాయకులు, చాలామంది మనకు మద్దతు తెలిపినారు బీసీ బిడ్డలందరికీ మా మద్దతు ఎల్లవేళలా ఉంటుందని, ఎస్సీ వర్గీకరణకు సహకరించిన వారందరికీ మద్దతుగా ఉంటామని, జులై 7న నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేయాలని, వివిధ కుల సంఘాల నాయకుల్ని వేదిక దగ్గరికి, ఆహ్వానించి వారికి సన్మానం కార్యక్రమం చేయాలని, పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ అంగడిపేట మండల అధ్యక్షులు గండు సంజయ్ మాదిగ, పల్లె సాయిబాబు మాదిగ, నాని మాదిగ, రాజేష్, శివాని, శ్రావణి, మమత, అంజలి, అనూష, మనిషా, తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 9న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ నిరసనలను జయప్రదం చేయండి


### పాలడుగు నాగార్జున సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిలుపు

**నల్లగొండ,జూలై 5(వార్త వేదిక సూర్య):** ఈనెల 9 దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక, సామజిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. శనివారం దొడ్డికొమురయ్య భవన్ నల్గొండ లో కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున పాల్గొని మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ కార్మికుల, గ్రామీణ పేదల శ్రమను కార్పొరేట్ శక్తుల లాభాల కోసం పాలకులు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. 2014 నుండి అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం పరిశ్రమలతో పాటు, వ్యవసాయ రంగంలోను అనేక ప్రతికూలమైన విధానాలను అమలు చేస్తోందని అన్నారు. కోవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ చట్టాలు, కార్మిక కోడ్‌లు వంటి చర్యలు ప్రజా వ్యతిరేకమైనవని అన్నారు. చరిత్రాత్మక ఉద్యమంతో వాటిని మోదీ ప్రభుత్వం పక్కనపెట్టి దొడ్డిదారిన మరోరూపంలో అమలకు పూనుకుంటుందని విమర్శించారు. కార్మిక కోడ్‌లు ద్వారా కార్మికుల హక్కులు కాలరాసి, పారిశ్రామిక యజమానులకు అధికారాలు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పటిష్టం చేయడానికి బదులు నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీని ఉరితీస్తున్నారని అన్నారు. పని దినాలను 200కి పెంచాలన్న డిమాండ్‌ను పట్టించుకోవటం లేదని, రోజు కూలీ రూ.600 గా నిర్ణయించాలనె డిమాండ్ మోదీ ప్రభుత్వానికి చెవిటి వాడి ముందు శంఖం ఊదదినట్లు ఉందని అన్నారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీనే సంవత్సరానికి 150 రోజులు పని కల్పించాలని, వేతనం పెంచాలని, ఆధార్ అనుసంధానం తప్పనిసరి వద్దు అని చెప్పిన మోదీ సర్కార్ వీటిని పట్టించుకోవడంలేదని విమర్శించారు.

గ్రామీణ ఉపాధి, ఆహార భద్రత, గృహ హక్కు, విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేకత, దళిత, ఆదివాసీ, మహిళా హక్కులు, కౌలురైతులకు గుర్తింపు, మద్దతు ధరకై కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లతో నిర్వహిస్తున్న సమ్మెలో, గ్రామీణ నిరసన కార్యక్రమాలలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ మండల కార్యదర్శి నలపరాజు సైదులు, కుమ్మరి శంకర్, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, పోలే సత్యనారాయణ, కోట్ల అశోక రెడ్డి, బొల్లు రవీందర్ కుమార్,జంజిరల శ్రీను, కట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సయ్య దంపతులకు పలువురు అభినందన

**మోత్కూరు, జూలై 5(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన ఏనూతల నర్సయ్య గత నాలుగు దశాబ్దాలుగా పోస్ట్ మాన్‌గా ప్రజలకు స్నేహపూర్వకంగా కలిసిమెలిసి సమర్థవంతంగా చేసిన ఆయన సేవలను గుర్తించి శాలువా, పూలమాలలతో నర్సయ్య – వెంకటమ్మ దంపతులను ఆత్మీయ సన్మానం చేసినట్లు 108 ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా




అధ్యక్షులు తొంట భాస్కర్, కొండగడప మాజీ అభివృద్ధి కమిటీ సభ్యులు బద్దుల చిట్టిబాబు, ఎర్రబెల్లి ముత్తయ్య శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. నర్సయ్య శేష జీవితంలో నిండా నూరేళ్లుగా, కలకాలం, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే విధంగా కాలుష్యం వెదజల్లుతున్న రైస్ మిల్లులపై, ఎంపిఎల్ కంపెనీపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**చిట్యాల, జూలై 5(వార్త వేదిక సూర్య):** ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే విధంగా గత కొన్ని సంవత్సరాల నుండి చిట్యాల పదో వార్డులో ప్రతి ఇంట్లో ప్రతి వంటగదిలో ప్రతి తినే ఆహార పదార్థాలపై నల్లటి బూడిదను వెదజల్లుతు ప్రజల ప్రాణాలను దెబ్బతీస్తూ పరోక్షంగా ప్రజలను హత్య చేస్తున్న కాలుష్యకారక రైస్ మిల్లులపై ఎంపిఎల్ కంపెనీలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ చిట్యాల పదో వార్డులో సంతకాల సేకరణ చేపట్టిన అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసి కమిషనర్ దండు శ్రీను కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు చికిలం మెట్ల అశోక్, బొబ్బిలి శివ గార్లు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాడమాడుతూ నల్లటి బూడిదను వెదజలుతూ కాలుష్యకారక



రైస్ మిల్లులపై ఎంపియల్ కంపెనీలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని మా ప్రజల ప్రాణాలు కాపాడాలని పరోక్షంగా నల్లటి బూడిదతో రోగాల బారినబడి హాస్పిటల్ పాలై ఆర్థికంగా కుమిలి పోయి నలిగిపోయి మరణిస్తూ ఉన్నారు. ఈ మరణాలు వీళ్లు చేస్తున్న హత్యలే అని అన్నారు. వీరిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చెప్పి డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కమ్మర దేవి ముప్పిడి కవిత తంగళ్ళపల్లి అరుణ సొల్లేటి కళావతి మాస మౌనిక మందడి కృష్ణవేణి దుబ్బాక స్వప్న మిట్టపల్లి జ్యోతి గుంటూరు భవాని ముద్దగౌని మంజుల కాచం జయశ్రీ బోయ అండాలు శోభ మాస స్వప్న మందడి పుష్పలత భువనేశ్వరి కోనూరు హేమలత చల్లేటి రామ నరసింహ చారి కోనూరు వెంకన్న సిలువేరు సత్యనారాయణ సిరివెర్ లక్ష్మి సిరిసినవాడ లక్ష్మి దిగ చెట్ల భాగ్యమ్మ గండమల్ల తిరుమలమ్మ సుమతి యాస సిలువేరు నరసింహ, ఎస్కే లతీఫ్ 50 మంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చందంపేట ఎంఈఓ బాధ్యతలు సీనియర్ ఉపాధ్యాయులకే అప్పగించాలి

**దేవరకొండ, జూలై 5(వార్త వేదిక సూర్య):** చందంపేట ఎంఈఓ బాధ్యులు సీనియర్ ఉపాధ్యాయులుల కు అప్పగించాలని కేతావత్ బాబురాం నాయక్, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు విద్యార్థుల రాజకీయ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా, దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట మండలంలో విద్యా పరిరక్షణ, సమర్థ వంతమైన నిర్వహణ కోసం తక్షణంగా సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నాను.

1996 డీఎస్సీ ద్వారా నియమితులై, 25 సంవత్సరాలకుపైగా అనుభవంతో ప్రస్తుతం పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ ప్రధానోపాధ్యాయులు చందంపేట మండలంలో ఉన్నారు. వీరికి ఎంఈఓ



బాధ్యతలు అప్పగిస్తే విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది.

గతంలో ఎఫ్.ఏ.సీ. విధానాన్ని అనుసరించి బాధ్యతలు అప్పగించడం వల్ల పలు ఘటనల్లో ఉపాధ్యాయులు స్కూల్‌కు హాజరు కాకుండా జీతాలు తీసుకోవడం, తరువాత సస్పెండ్ అవ్వడం వంటి పరిస్థితులు తలెత్తాయి. దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు హాని చెందింది. ఈ తప్పిదాలను పునరావృతం కాకుండా చూడాలంటే, తక్షణమే ఎఫ్.ఏ.సీ. విధానాన్ని విరమించి, సీనియర్ ప్రధానోపాధ్యాయులకు నియమించిన విధంగానే బాధ్యతలు అప్పగించాలి. చందంపేట మండలంలోని పొగిళ్ల, కంబాల పల్లి వంటి మారుమూల గ్రామాల్లోని పాఠశాలలు 60 నుండి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి.

ఈ పాఠశాలలకు సమర్థవం తమైన పర్యవేక్షణ కోసం సీనియర్ ఉపాధ్యాయులే అనువైన వ్యక్తులు. వారు బాధ్యతలు చేపట్టినచో మూతబడ్డ పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. విద్యార్థులకు సరైన విద్యా అవకాశాలు కలుగుతాయి.

తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధికి నూతన దిశగా చర్యలు తీసుకుంటుండగా, ఆయన సంకల్పాన్ని నిలబెట్టేందుకు స్థానిక స్థాయిలోనూ విద్యలో శుద్ధి, పారదర్శకత అవసరం. అంతెందుకు గాక, విద్యా శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, చందంపేట మండల ఎంఈఓ బాధ్యతలు సీనియర్లకు అప్పగించి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని మా గిరిజన సంక్షేమ సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాను.

## ప్రభుత్వ హాస్పిటల్స్‌ను అభివృద్ధి చేయాలి - సీజనల్ వ్యాధులను నివారించాలి

### పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ

**నల్లగొండ,జూలై 5(వార్త వేదిక సూర్య):** ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నకిరేకల్ పట్టణ కేంద్రంలోని కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పి.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ.. వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని, సీజనల్ వ్యాధులు ప్రబలి గ్రామాలు దళిత వాడల ప్రజలు తీవ్ర విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా ,రోగాలతో పేద ప్రజలు గోస పడుతున్నారనీ అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక సదుపాయాలు లేవని. ఖాళీగా ఉన్న డాక్టర్స్ సిబ్బంది పోస్టులు భర్తీ చేయడం లేదని, ఆయన తీవ్రంగా విమర్శించారు. టెండర్ల ప్రభుత్వ ఆస్పత్రులలో కనీస సౌకర్యం లేకపోవడంతో ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయిస్తే విచ్చలవిడిగా ఫీజుల




దోపిడీ కొనసాగుతుందనీ తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో రోగులకు అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించాలని గుండె బ్రెయిన్ లివర్ కిడ్నీ లంగ్స్ లాంటి తదితర జబ్బులకు వైద్యం అందించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ హాస్పిటల్స్ లో సరైన వైద్యం అందగా సాధారణ ప్రజలు సైతం ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయిస్తే విచ్చలవిడిగా డబ్బులు దండుకుంటున్నారని, స్కానింగ్ సెంటర్లు, డయాగ్నొస్టిక్ సెంటర్స్ విచ్చలవిడి దోపిడీకి పాల్పడుతున్నాయని, వీటిని నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాకాలం రావడంతో విష సర్పాలు సంచరిస్తాయని, పాము కాటుకు, కుక్క కాటుకు గురైన వారికి తక్షణమే వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, జిల్లా వైద్యశాలలో ఖాళీగా ఉన్న డాక్టర్స్, నర్సు, తదితర సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని, నకిరేకల్ పట్టణ కేంద్రంలోని 100 పడకల హాస్పిటల్ ను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి.వై.ఎల్ జిల్లా అధ్యక్షులు మామిడోజూ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బీవీ చారి, ఉపాధ్యక్షులు చెరుకు సైదులు, సహాయ కార్యదర్శి బండారు వెంకన్న, సభ్యులు గంగరబోయిన ఆంజనేయులు, నరసయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.






## జులై 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**నల్లగొండ,జూలై 5(వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో హమాలీలు పాల్గొని జయప్రదం చేయాలని,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ నల్గొండ డిపో జనరల్ బాడీ సమావేశం దొడ్డి కొమురయ్య భవన్లో జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ కు అనుకూలంగా వ్యవహరించడంతో కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. విద్యుత్ సంస్కరణల చట్టం రద్దు చేయాలని, రాష్ట్రాల పై పెత్తనాన్ని ఆపాలని అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను దేశంలో బీజేపీ ప్రభుత్వం కాల రాస్తు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. దేశంలో ఆర్ఎస్ఎస్ ఎజెండాను బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఓట్ల కోసం మోడీ ప్రభుత్వం కులాల మధ్య, మతాల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తుందన్నారు, హమాలీలకు భవన నిర్మాణ కార్మిక తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వరంగ సంస్థల లో పనిచేస్తున్న బేవరైజర్స్ ఎఫ్సీఐ సివిల్ సప్లై ఎలక్ట్రిసిటీ స్టోర్ మార్కెట్ తదితర అమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని 50 సంవత్సరాల నుండి గ్రామాలకు కనీస పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక విధానాలకు వ్యతిరేకంగా జులై 9న దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ లో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జేయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సమావేశ అనంతరం సుభాష్ విగ్రహం నుండి ప్రకాశం బజార్ ఎగ్లాల్ మినార్, మిర్యాలగూడ రోడ్డు వయా గొల్లగూడ హాస్పిటల్ పెద్ద బండ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ కన్వీనర్ అవుట. రవీందర్ బేవరేజ్ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంబటి వెంకన్న. యూనియన్ ఉపాధ్యక్షులు నల్లబోతు మధుసూదన్. కార్యదర్శి వనపర్తి సోమయ్య. కమిటీ మెంబర్లు డి ప్రవీణ్ కుమార్. దొండ నరేష్ డి యాదయ్య. మేస్త్రీలు. వడ్డే శ్రీనివాస్ కే మధు ఎల్ సతీష్. మరియు హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం చేసారు.

## 42% బీసీ రిజర్వేషన్ల అమలుకు అన్ని పార్టీలు బాధ్యత వహించాలి

### రాష్ట్ర ప్రభుత్వం కీలకంగా వ్యవహరించాలి..
### కేంద్రంపై ఒత్తిడి పెంచాలి
### రిజర్వేషన్లు అమలుకై ఐక్యంగా ఉద్యమిద్దాం
### రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ డిమాండ్

**నల్లగొండ,జూలై 5(వార్త వేదిక సూర్య):** విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవడానికి బీసీలందరం ఐక్యంగా ఉద్యమిద్దమని బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ అన్నారు.శనివారం స్థానిక నల్లగొండ పట్టణంలోని యాదవ భవనంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకై బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కుల గణనను సాధించుకున్నట్లు బీసీలుగా 42 శాతం రిజర్వేషన్లను కూడా సాధించుకోవడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు .తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసి చేతులు దులుపుకోకుండా తక్షణమే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు . బారాస పార్టీ బాధ్యత తీసుకొని 42 శాతం రిజర్వేషన్ల అమలుకై తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. అంతేగాని ప్రకటనలకు పరిమితం కావొద్దు అన్నారు. బిజెపి పార్టీ తెలంగాణ నేతలు కేంద్ర




ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి తొమ్మిదవ షెడ్యూల్లో రిజర్వేషన్ అంశాన్ని చేర్చేలా తీవ్రంగా ప్రయత్నించాల్సి ఉందని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో జనగణనలో కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాని స్వాగతిస్తున్నామని చెబుతూ

42 శాతం రిజర్వేషన్లు అమలు కావడానికి సహకరించాలని కోరారు.తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని తీర్పు చెప్పినందున బహుజన వర్గాలు గ్రామస్థాయి నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమించడానికి కార్యచరణను రూపొందించుకొని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా 42 శాతం రిజర్వేషన్ల అమలుపై తీవ్రంగా ప్రయత్నించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి ,టిఆర్ఎస్ నాయకులు పంకజ్ యాదవ్ ,టిడిపి నాయకులు ఎల్వి యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ ,ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు సత్యనారాయణ ,ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మాధగోని బిక్షపతి గౌడ్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు పొట్టబత్తుల సత్యనారాయణ, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు చిరబోయిన బాలాజీ యాదవ్ ,మేరు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కొక్కు మోహన్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు ఆమంచి అంజయ్య, బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్ జర్నలిస్టు నాగరాజు వ్రవజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజు, జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాటి యాదగిరి, పుట్ట వెంకన్న గౌడ్ ,మిరియాల స్వామి ,దీకొండ శీను, సుంకర పోయిన శివ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు కట్ట హరిబాబు, వళ్ళకీర్తి శ్రీనివాస్ మోదాల శ్రీనివాస్ యాదవ్ గంజి రంగనాయకులు నాగరాజు గౌడ్ వీరమల్ల, మచ్చ నాగరాజు యాదవ్, తాళ్ల భద్రయ్య, హరిబాబు యాదవ్, కొండల్, బత్తుల ఉపేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## అంతర్జాతీయ సహకార దినోత్సవం వేడుకలు

**చౌటుప్పల్, జూలై 05(వార్త వేదిక సూర్య):** అంతర్జాతీయ సహకార దినోత్సవంను శనివారం చౌటుప్పల్ సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి సహకార పతాకాన్ని ఆవిష్కరిం




చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో సహకార సంఘాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయన్నారు. సంఘ సభ్యులకు, రైతులకు సహకార దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసి సభ్యుడు చెన్నగోని అంజయ్య, సంఘం కార్యదర్శి వై రమేష్, సిబ్బంది వినోద్, మహిపాల్ రెడ్డి, నరేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**చౌటుప్పల్, జూలై 05(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలలో చదువును ప్రోత్సాహించడం, నమ్మకాన్ని పెంపొందించడం కోసం మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలోని 7 మండలాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని పదవ తరగతి పరీక్షలలో ఆయా పాఠశాలల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ఈనెల 6వ తేదీన మునుగోడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసే కార్యక్రమంలో సన్మానం, నగదు బహుమతి తో పాటు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

## నీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి


**చౌటుప్పల్, జూలై 05(వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలోని రత్నానగర్ కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కాలనీ ప్రజలు మునిష్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు.



కాలనీలో ప్రత్యేక వాటర్ ట్యాంక్‌ని నిర్మించి శాశ్వతంగా నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకొని తమను ఆదుకోవాలని కాలనీ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో ఎం యాదయ్య, కె శ్రీనివాసులు, ఏ. నాగరాజు, సుదర్శన్ తో పాటు రత్నానగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**తుర్కపల్లి, జూలై 05(వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి మండలంలో పలు కుటుంబాలను ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం పరామర్శించారు. పెద్దతండ గ్రామంలో మోతిలాల్, గొల్లగూడెం గ్రామంలో దేశ పాండే బాలయ్య, నాగాయపల్లి తండాలో స్వామి



నాయక్, బిల్యానాయక్ తండాకు చెందిన భూక్య గోవింద్ లు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్రెడ్డి, మాజీ ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్ ,ఏషా బోయిన రాజయ్య, బద్దు నాయక్, నరసింహారెడ్డి,రాజేష్ నాయక్, సాగర్ల పరమేష్ యాదవ్ ,ఎండి రహమత్ షరీఫ్, బిచ్చు నాయక్, హరి నాయక్ ,లచ్చిరాం ,భాస్కర్, నల్ల శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు యూపీఎస్సీ పరీక్షలపై అవగాహన పెంచుకోవాలి

### - శ్రీరాములు




**చౌటుప్పల్, జూలై 05(వార్త వేదిక సూర్య):** విద్యార్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ పరీక్షలపై అవగాహన పెంచుకోవాలని ప్రముఖ సాహితీవేత్త, మోటివేటర్ బడుగు శ్రీరాములు తెలిపారు. చౌటుప్పల్ పురపాలికలోని బాలికల గురుకుల కళాశాలలో శనివారం పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ పరీక్షల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ హెచ్ స్మిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బడుగు శ్రీరాములు మాట్లాడుతూ జ్ఞాన వికాసానికి పుస్తక పఠనం మేలు చేస్తుందని, భారత అత్యున్నత ఉద్యోగార్జనకై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష విధానములో ఉన్న మౌలిక అంశాల స్వరూపాన్ని విద్యార్థులకు తెలియపరిచారు. నీట్, ఐఐటి ప్రవేశ పరీక్షల పైన మాత్రమే అవగాహనను కలిగి ఉంటున్నారు. అంతకంటే గొప్ప అంశమైన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షా విధానములు తెలియక అది మన వలన కాదనే సంకల్పంతో ఉంటున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు యూపీఎస్సీ పరీక్షలపై అవగాహన కలిగించి ఆచరించే విధంగా ముందుకు తీసుకొని వెళ్లడానికి పిఎస్విజి ఫౌండేషన్ కృషి చేస్తుందని, అందులో భాగంగానే యుపిఎస్సి స్టడీ మెటీరియల్ ని గ్రంథాలయం కొరకు విద్యార్థుల సమక్షంలో ప్రిన్సిపల్ కు అందజేయడం గొప్ప విషయం అన్నారు. మనిషి మర మనిషికి దాసుడు కాకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిఎస్ విజి ఫౌండేషన్ చైర్మన్ పాలకూర్ల మురళి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ ను వెలికి తీయడానికి ఈ స్టడీ మెటీరియల్ దోహదపడుతుందని, యుపిఎస్సి పరీక్ష విధానములోని మెలుకువలను నేర్పడానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్స్ చేత ప్రోత్సాహక తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ స్మిత మాట్లాడుతూ కళాశాల విద్య నుండి యుపిఎస్సి పరీక్షలలోని అంశాలు విద్యార్థులు తెలుసుకున్నట్లయితే తప్పనిసరిగా గ్రామీణ ప్రాంతాల నుండి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు గా ఎంపిక అవుతారని పేర్కొన్నారు.
కళాశాల ఏటీపి హేమ, కళాశాల విద్యార్థులు, యుపిఎస్ సి కి శిక్షణ తీసుకుంటున్న హారిక, వాణి, అక్షయ లు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలి

### అవినీతి పాల్పడితే కఠిన చర్యలు : కలెక్టర్ హనుమంతరావు





**యాదాద్రి భువనగిరి, జూలై 05(వార్త వేదిక సూర్య):** మెనూ ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో తాజా కూరగాయలతో విద్యార్థులకు మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని రాజాపేట కి సంబంధించిన మహాత్మా జ్యోతిబా పూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో ఉండే కిచెన్‌ని తనికి చేసి కిచెన్ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈరోజు మెనూ ప్రకారం విద్యార్థులకి పెట్టే భోజనం నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం రుచి కరంగా విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. కిచెన్‌లో ఉన్న కూరగాయల్ని పరిశీలించి నాణ్యత సరిగ్గా లేకపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్లకికి చెప్పి ఎప్పటికప్పుడు తాజాగా అన్ని రకాల కూరగాయలు తీసుకొచ్చి వండాలన్నారు. హాస్టల్‌లో నీటి సదుపాయం కోసం మిషన్ భగీరథ ట్యాంక్ కావాలని పాఠశాల ప్రిన్సిపాల్ అడగటంతో వెంటనే కలెక్టర్ సంబంధిత అధికారికి ఫోన్ చేసి వెంటనే ట్యాంక్ నిర్మించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి జిల్లా స్వర్ణకార సంఘం ఆర్థిక సాయం

### స్వర్ణకార సంఘ జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలా చారి



**యాదాద్రి భువనగిరి, జూలై 05(వార్త వేదిక సూర్య):** భువనగిరి పట్టణం స్థానిక అర్బన్ కాలనీ చెందిన పోత్కునూరి శ్రీనివాస్‌చారి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న స్వర్ణకారుల యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలా చారి ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కుటుంబానికి స్వర్ణకారుల సంఘం వారికి 20 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. జిల్లా అధ్యక్షుడు బాలా చారి మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటామని వారి మృతి తీరనిలోటని అన్నారు. స్వర్గకారులను ప్రభుత్వాలు ఆదుకోవాలని విజ్ఞప్తి బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో కులవృత్తిపై ఆధారపడి ఉన్న స్వర్ణకారులు పనులు దొరకక భార్యాబిడ్డలు పస్తులు ఉంటూ చేసిన అప్పులు తీరక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వర్ణకారుల ఆత్మహత్యలపై ప్రభుత్వం విచారణ జరిపి ప్రవృత్తిని ఆ వృత్తిపై ఆధారపడి ఉన్న స్వర్ణకారులను ఆదుకునే ఆలోచన చేసి అండగా ఉండాలని బాలా చారి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్, కోశాధికారి తంగేళ్లపల్లి గిరిధరా చారి, గౌరవ సలహాదారులు సొల్లేటి గోవర్దన్ చారి, వెల్దుర్తి రఘునాథ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆకారం రాజేష్ చారి, సహాయ కార్యదర్శి వళ్ళబోజు సతీష్ చారి పాల్గొన్నారు.

# ఇంటర్ బోర్డు ఎత్తివేత కుట్రను ఉపసంహరించుకోవాలి

**చౌటుప్పల్, జూలై 05(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ బోర్డు ఎత్తివేత కుట్రను ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు.

శనివారం ఆయన మాట్లాడుతూ ఇకనుంచి పదవ తరగతి,ఇంటర్ వరకు ఒకే విధానం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని, దీనిలో భాగంగా ఇంటర్ బోర్డును ఎత్తివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రక్రియ మొత్తం కార్పొరేట్ విద్యా సంస్థలకు లాభం చేకూర్చుతుందని, ఇప్పటికే కార్పొరేట్ విద్యాసంస్థల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం విద్యా వ్యవస్థ కూలిపోవడంతో పాటు పట్టణ ప్రాంతాలలో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుందని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకోవాల్సిన సందర్భంలో ఇలాంటి అనాలోచిత నిర్ణయం తీసుకోవడం సముచితం కాదని, ఈ ప్రక్రియ పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్షం నిర్వహించాలన్నారు. ఎన్నో ఏళ్లుగా విద్యాసంస్థల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యా కమిషన్ ఏర్పాటు కేవలం నామమాత్రంగా జరిగిందని, ఇంతవరకు ఆ కమిషన్ కార్యకలాపాలు, విధి నిర్వహణ ఎక్కడ కూడా జరగడం లేదని, క్షేత్రస్థాయిలో పాఠశాలలో నెలకొన్నటువంటి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కృష్ణ కోరారు.

# జూలై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయడానికి బైక్ ర్యాలీ




**చౌటుప్పల్, జూలై 05(వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, విధానాలకు వ్యతిరేకంగా జులై 9న నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, ట్రాన్స్పోర్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎండి పాషా కోరారు. శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని కందాల రంగారెడ్డి స్మారక భవనం నుండి చౌటుప్పల వివిధ ప్రజా సంఘాల నాయకులు, బైక్ ర్యాలీ ద్వారా సమ్మెను జయప్రదం చేయండి అంటూ నినదిస్తూ, ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం పార్టీ ఆఫీసులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసింది అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చి. 1991 తర్వాత దేశంలో అమలు జరిపిన నూతన ఆర్థిక విధానాలు ప్రవేశ పెడుతున్నాయన్నారు. 2014 సంవత్సరం తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలను వేగవంతంగా అమలు చేస్తుందన్నారు. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్ల ప్రయోజనాలు, లాభాల కోసం కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేస్తున్నారని ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను ప్రభుత్వం తెచ్చిందన్నారు. 1). పారిశ్రామిక సంబంధాల కోడ్ బి2020 నీ.2). సామాజిక భద్రత కోడ్ ని.3). వేతనాల కోడ్ ని.4). వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, వర్కింగ్ కండిషన్స్ కోడ్స్ నీ తేవడం వల్ల దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, వర్గాలలో ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. అందుకని జులై 9న జరిగే సమ్మె ద్వారా ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, ఆదిమూలం నందీశ్వర్, గోపగోని లక్ష్మణ్, దండ అరుణ్ కుమార్, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, మాంద్ర శ్రీను, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బాతరాజు దశరథ, బొడ్డు అంజిరెడ్డి, జొన్న కంటి దేవయ్య, భోజనం యాదయ్య, నేరడి మహేష్, బాబండ్లపల్లి స్వామి, పెంటయ్య, పాపయ్య, మంగమ్మ, మాంద్ర కోటయ్య, రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

### విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో

## ఘనంగా మెహందీ సంబరాలు


**తుర్కపల్లి, జూలై 05(వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం ఆశాడి ఉత్సవాల్లో భాగంగా మెహందీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మెహందీ తో అలంకరించుకొని సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులతోపాటు దైనందిక కార్యక్రమాల్లో కూడా ప్రావీణ్యం కలిగి ఉండాలని ఇలాంటి కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరి, శైలజ, లావణ్య, కల్పన, శిరీష ,స్వీటీ, కవిత ,నవనీత, రామ లీల విద్యార్థిని,



విద్యార్థులు పాల్గొన్నారు..

## కరెంటు షాక్‌తో బర్రె మృతి


**తుర్కపల్లి, జూలై 05(వార్త వేదిక సూర్య):** కరెంటు షాక్‌తో బర్రె మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బొడుసు వెంకటయ్య కు చెందిన బర్రె బాయి పక్కన మేస్తున్న సమయంలో అతని వ్యవసాయ బోరుబావికి వెళ్లిన కరెంటు ఎల్ టి లైన్ తెగిపోయి షాట్ సర్క్యూట్ అయి పక్కనే మేస్తున్న బర్రెపై పడి కరెంటు షాక్ తో అక్కడక్కడే మృతి చెందింది. సుమారు 1,30,000 విలువ గల బర్రె మృతి చెందడంతో బాధిత రైతు కుటుంబాన్ని కరెంటు అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.



## రజనీ సినిమాలో గెస్ట్ రోల్ కోసం

# ముంబై తారల ఆసక్తి

సౌత్ హీరోలు నార్త్‌లో సిసినిమాలు చేయాలనుకోవం కామన్. అయితే ఇప్పుడు ముంబయి స్టార్ హీరోలు దక్షిణాది చిత్రాల్లో వర్క్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సల్మాన్, అమితాబ్, సైఫ్, అక్షయ్, అజయ్ దేవగన్ స్టార్స్ టాలీవుడ్ తెరంగేట్రం జరిపోయింది. కానీ వీరంతా వివిధ స్టార్స్‌తో వర్క్ చేశారు. కానీ కేవలం ఒక్క రజనీకాంత్ కోసం నార్త్ స్టార్ హీరోలు క్యూ కట్టడమంటే మామూలు విషయం కాదు. ఒకప్పుడు బాలీవుడ్‌లో సౌత్ హీరోలు పెద్దగా క్లిక్ అవ్వని టైంలో రజనీకాంత్ తన మార్క్ క్రియేట్ చేసి తనకంటూ ఓన్ మార్కెట్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రజెంట్ కోలీవుడ్ డబ్బింగ్ చిత్రాలతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరిస్తున్నారు. రజనీ.. ఇప్పుడు బీటౌన్ స్టార్ హీరోలకు కోలీవుడ్‌లో ఐడెండిటీని క్రియేట్ చేస్తున్నాడు.



వెట్టయాన్‌తో తొలిసారిగా తమిళ తంబీలను పలకరించాడు బిగ్ బి. 33 ఏళ్ల తర్వాత లెజెండరీ యాక్టర్లు తెరపై కనిపించారు. బొమ్మ బ్లాక్ బస్టర్ అయ్యింటే ఈ ఆనందం డబుల్ ఉండేది. కానీ ఫ్లాప్ వల్ల బిగ్ బి కనిపించినా.. ఉపయోగం లేకుండా పోయింది. ఇప్పటి వరకు సౌత్ మొహమే చూడని అమీర్ ఖాన్ రజనీకాంత్ మూవీతోనే కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న కూలీలో ఓ స్పెషల్ రోల్ చేయబోతున్నాడు. దహ అనే క్యారెక్టర్ చేస్తున్నట్లు రీసెంట్లీ పోస్టర్ పంచుకుంది యూనిట్. సుమారు 15 నిముషాలు కనిపించబోతున్నాడని టాక్. 1995లో వచ్చిన ఆటంక్ హి ఆటంక్ తర్వాత అంటే 30 ఇయర్స్ తర్వాత ఈ ఇద్దరు స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. ఈ ఇద్దరే కాదు షారూఖ్ ఖాన్ ను కూడా రజనీ కోసం పట్టుకు రాబోతున్నాడట నెల్సన్ దిలీప్ కుమార్. జైలర్ 2లో క్యామియో రోల్ కోసం అప్రోచ్ అయ్యారని తెలుస్తోంది.

## రాజాసాబ్ ముగింపులో ప్రభాస్

కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్' చిత్రీకరణను ముగించే పనిలో ఉన్నారు. అలాగే ప్రభాస్‌తో హను రాఘవపూడి చేస్తోన్న చిత్రాన్ని చకచకా పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఇప్పుడు మరోవైపు 'స్పిరిట్'ను పట్టాలెక్కించేందుకు జోరుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. 'యానిమల్' విజయం తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ-సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- సమాచారం. ఇప్పటికే దీని కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లు- సమాచారం ప్రస్తుతం దీనికి తగ్గట్లుగానే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలిసింది. హైఓల్టేజ్ కాప్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. దీన్ని తొమ్మిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.





## ఓ భామ అయ్యో రామ అంటోన్న సుహాస్..

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధ దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. జులై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.ట్రైలర్ చూస్తుంటే.. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్‌టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్‌లోని ప్రతి ఫేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీగా కనిపించాడు. హీరోయిన్ మాళవిక, హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచాయి. ఇక ఈ చిత్రంలో దర్శకులు హరీశ్ శంకర్, మారుతి అతిథి పాత్రల్లో మెరవబోతున్నారు.

## హీరోగా వస్తున్న టూరిస్ట్ ఫ్యామిలీ డైరెక్టర్

టూరిస్ట్ ఫ్యామిలీ సినిమాతో మొదటి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు అభిషన్ జీవింత్. శశి కుమార్, సిమ్రాన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం తమిళంలో రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత అభిషన్ మరో సినిమాను తెరకెక్కిస్తాడు అనుకుంటే హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. అభిషన్ హీరోగా అరంగేట్రం చేయబోతున్న ఈ సినిమాకు 'కరెక్టెడ్ మచ్చి' అనే టైటిల్ పెట్టినట్లు తెలుస్తుంది. ఇందులో మలయాళ నటి అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించబోతున్నట్లు సమాచారం. అభిషన్ జీవింత్ 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాలో ఒక చిన్న పాత్రలో నటించిన విషయం తెలిసిందే. చేసింది చిన్న పాత్రే అయిన తన నటనతో అందరిని మెప్పించాడు. అయితే ఇప్పుడు పూర్తిస్థాయి నటుడిగా మారుతుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. 'కరెక్టెడ్ మచ్చి' సినిమాకు టూరిస్ట్ ఫ్యామిలీ చిత్రానికి కోడైరెక్టర్‌గా పనిచేసిన అభిషన్ సహచరుడు దర్శకత్వం వహించనున్నారని టాక్. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ దశలో ఉందని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అనస్వర రాజన్ సూపర్ శర, థగ్స్, రేఖచిత్రం, పైంకీలి వంటి చిత్రాలతో గుర్తింపు పొందింది.



# స్పోర్ట్స్ | SPORTS



# ఇంగ్లాండ్ 407 ఆలౌట్..

## భారీ ఆధిక్యంలో భారత్

ఇంగ్లాండ్ తో జరుగుతున్న తొలిటెస్టులో భారత్ భారీ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సంపాదించింది. శుక్రవారం మూడోరోజు ఓవర్ నైట్ స్కోరు 77/3 తో ఆటను కొనసాగించిన ఇంగ్లాండ్ 89.3 ఓవర్లలో 407 పరుగులకు ఆలౌటైంది. దీంతో భారత్ కు 180 పరుగుల భారీ ఆధిక్యం దక్కింది. వికెట్ కీపర్ బ్యాటర్ జెమీ స్మిత్ (207 బంతుల్లో 184 నాటౌట్, 21 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ (6/70) ప్రధాన పేసర్ గా ముందుండి జట్టును నడిపించి, హైయ్యెస్ట్ వికెట్లు తీశాడు. ఇప్పటికే వికెట్ క్షీణిస్తుండటంతో నాలుగో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ చేయడం కష్టంగా మారనుంది. దీంతో వీలైనంత త్వరగా పరుగులు సాధించి, ఇంగ్లాండ్ కాస్త భారీ టార్గెట్ ను నిర్దేశించ గలిగితే, ఇండియాకు విజయం దక్కవచ్చని తెలుస్తోంది. ఓవర్ నైట్ స్కోరు తో శుక్రవారం బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ కు సిరాజ్ డబుల్ షాకిచ్చాడు. ఆట ఆరంభంలోనే జో రూట్ (22), కెప్టెన్ బెన్ స్టోక్స్ ను డకౌట్ చేశాడు. దీంతో 84 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. ఈ దశలో బ్యాటింగ్ కి వచ్చిన స్మిత్.. హేరీ బ్రూక్ (234 బంతుల్లో 158,17 ఫోర్లు, 1 సిక్సర్) తో కలిసి అద్భుత భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వీరిద్దరూ ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగి, సత్ఫలితాన్ని సాధించారు. వికెట్లు కోల్పోయినా వేగంగా పరుగులు రాబట్టారు. ముఖ్యంగా స్మిత్ దూకుడుగా ఆడుతూ లంచ్ లోపే 80 బంతుల్లో సెంచరీ నమోదు చేశాడు. కాసేపటికే బ్రూక్ కూడా సెంచరీని పూర్తి చేసుకున్నాడు. లంచ్ తర్వాత మొత్తం సెషన్ ఆడి, భారత బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టారు. టీ విరామం వరకు బ్యాటింగ్ చేశారు. అయితే ఆరో వికెట్ కు 303 పరుగులు జోడించాక, ఆకాశ్ దీప్ మ్యాజిక్ డెలీవరితో బ్రూక్ ను ఔట్ చేసి ఈ భాగస్వామ్యానికి తెరదింపాడు..స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా లేని లోటును పూరిస్తూ, అనుభవం గల బౌలర్ గా సిరాజ్ జట్టును ముందుండి నడిపించాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్ టెయిల్ ను త్వరగా పెవిలియన్ కు పంపడంతో భారత్ కు భారీ ఆధిక్యం దక్కింది. అంతకుముందు క్రిస్ వోక్స్ (5)ను ఆకాశ్ దీప్ స్లిప్ క్యాచ్ ద్వారా ఔట్ చేశాడు. ఆ తర్వాత సిరాజ్.. వరుసగా బ్రైడెన్ కార్స్, జోష్ టంగ్, షోయబ్ బషీర్ లను డకౌట్లు చేసి ఫైఫర్ తో పాటు ఆరు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు ఆకాశ్ దీప్ నాలుగు వికెట్లతో రాణించాడు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ లోని పది వికెట్లను ఈ ఇద్దరు పేసర్లే తీయడం విశేషం. మరో ఎండ్ లో నాటౌట్ గా నిలిచిన స్మిత్.. అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన ఇంగ్లాండ్ వికెట్ కీపర్ గా రికార్డులకెక్కాడు. ఓవరాల్ గా ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ లో ఆరుగురు బ్యాటర్లు డకౌట్ కావడం విశేషం. ఇక తొలి ఇన్నింగ్స్ లో ఇండియా 587 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.

## అద్భుతంగా రాణించిన మహమ్మద్ సిరాజ్

ప్రస్తుతం భారత్, ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. భారత్ 244 పరుగుల ఆధిక్యంలో ఉంది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత జట్టు 587 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 407 పరుగుల వద్ద నిలిపింది. మొహమ్మద్ సిరాజ్ చిచ్చుర పిడుగులా ఇంగ్లీష్ జట్టుపై విరుచుకుపడ్డాడు.



19.3 ఓవర్లలో కేవలం 70 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ ఇప్పటివరకు భారత్ తరపున 37 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 102 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్‌పై అద్భుతంగా బౌలింగ్ చేయడం ద్వారా సిరాజ్ తన కెరీర్‌లో నాలుగో 5 వికెట్ల ఘనతను సాధించాడు. సిరాజ్ గతంలో ఆస్ట్రేలియా, వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లలో ఐదు వికెట్లు తీసిన ఘనతను సాధించాడు. 4 సంవత్సరాల క్రితం బ్రిస్బేన్‌లో ఆస్ట్రేలియాపై తొలిసారిగా ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టాడు.జూలై 2023లోనూ మొహమ్మద్ సిరాజ్ వెస్టిండీస్‌పై అద్భుతంగా రాణించి 5 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత సిరాజ్ 2024 జనవరిలో దక్షిణాఫ్రికాపై కేవలం 15 పరుగులకు 6 వికెట్లు తీసుకున్నాడు. ఇప్పటివరకు అతని టెస్ట్ కెరీర్‌లో ఇవి అత్యుత్తమ గణాంకాలు. ఇప్పుడు మియాన్ భాయ్ ఇంగ్లాండ్‌పై కూడా తన బౌలింగ్ సత్తాను మరోసారి చాటుకున్నాడు.

ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో సిరాజ్ ఓపెనర్ జాక్ క్రౌలీని పెవిలియన్‌కు పంపించాడు. జో రూట్, బెన్ స్టోక్స్ వంటి దిగ్గజ బ్యాట్స్‌మెన్ వికెట్లను టపా టపా పడగొట్టాడు. హైదరాబాద్ కు చెందిన ఈ ఫాస్ట్ బౌలర్ షోయబ్ బషీర్, బ్రైడాన్ కార్స్, జోష్ టంగ్‌లను కూడా తన ప్రదర్శనతో మోకరిల్లేలా చేశాడు.తొలి ఇన్నింగ్స్‌లో స్కోరు బోర్డులో 587 పరుగులు నమోదు చేయడం ద్వారా భారత జట్టు మ్యాచ్‌పై తన పట్టును బలోపేతం చేసుకుంది. ఇంగ్లాండ్ బ్యాటింగ్‌కు దిగినప్పుడు, వారు కేవలం 85 పరుగులకే 5 వికెట్లు కోల్పోయారు. అయితే, హ్యారీ బ్రూక్ , జేమీ స్మిత్ దూకుడుగా బ్యాటింగ్ చేసి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను తిరిగి ట్రాక్‌లోకి తెచ్చారు. ఇంగ్లీష్ జట్టు 407 పరుగులకు ఆలౌట్ అయింది. మూడో రోజు ముగిసే సమయానికి భారత్ తన రెండో ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 64 పరుగులు చేసింది. ప్రస్తుతం భారత్ 244 పరుగుల ఆధిక్యంలో ఉంది. నాల్గవ రోజు వారు బ్యాటింగ్‌కు దిగినప్పుడు, ఇంగ్లాండ్‌కు భారీ లక్ష్యాన్ని అందించడమే వారి లక్ష్యం.

## ఉత్కంఠ పోరులో భారత మహిళల జట్టు పరాజయం

### ఇంగ్లాండ్ 5 పరుగుల తేడాతో విజయం

ఇంగ్లాండ్ జట్టుతో లండన్ వేదికగా జరిగిన మూడో టీ20లో భారత మహిళల జట్టు పరాజయాన్ని చవిచూసింది. చివరి వరకు నువ్వా నేనా అన్నట్లు సాగిన ఉత్కంఠ పోరులో భారత్‌పై ఇంగ్లాండ్ పైచేయి సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టుపై ఇంగ్లాండ్ 5 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ ఓపెనర్లు సోఫియా డంక్లీ 75 పరుగులు, వ్యాట్ హాడ్జ్ 66 పరుగులతో అద్భుతంగా రాణించారు. భారత బౌలర్లలో అరుంధతీ రెడ్డి, దీప్తి శర్మలు తలో 3 వికెట్లు పడగొట్టగా.. శ్రీ చరణి 2, రాధా యాదవ్ ఒక వికెట్ తీశారు.ఆ తర్వాత 172 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ బరిలోకి దిగిన టీమిండియా 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 166 పరుగులు మాత్రమే చేసింది. చివరి 2 ఓవర్లలో టీమిండియా విజయానికి 20 పరుగులు అవసరం కాగా.. 19వ ఓవర్లో 8 పరుగులు వచ్చాయి. చివరి ఓవర్‌లో టీమిండియా విజయానికి 12 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో హర్మన్ ప్రీత్ కౌర్ ఉండడంతో విజయం భారత్‌దే అని అంతా భావించారు. కానీ చివరి ఓవర్ వేసిన ఇంగ్లండ్ పేసర్ లారెన్ బెల్ అద్భుతంగా



బౌలింగ్ చేసి తొలి 5 బంతుల్లో 6 పరుగులు మాత్రమే ఇచ్చింది. చివరి బంతికి 6 రన్స్ అవసరం కాగా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ క్యాచ్ ఔటైంది. ఈ క్రమంలో భారత్ 5 పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది.భారత బ్యాటర్లలో ఓపెనర్లు స్మృతి మంధాన(49 బంతుల్లో 56) అర్ధ శతకం బాదగా.. షఫాలీ వర్మ(27 బంతుల్లో 47) చెలరేగిపోయింది. జెమీమా రోడ్రిగ్స్(20), హర్మన్ ప్రీత్ కౌర్(23) పరుగులు చేశారు. టీమిండియా ఇప్పటికే రెండు మ్యాచ్ ల్లో విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో విజయం సాధిస్తే సిరీస్ కైవసం చేసుకుని ఉండేది. ఇంగ్లండ్ బౌలర్లలో లారెన్ ఫైలర్ రెండు వికెట్లు తీయగా.. ఎకిలిస్టోన్, వాంగ్ తలో వికెట్ సాధించారు. ఇరు జట్ల మధ్య నాలుగో టీ20 ఈ నెల 9న మాంచెస్టర్ వేదికగా జరగనుంది

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**